దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శుక్రవారం

22 08 2025

సంపుటి 1 సంచిక 114

పేజీలు : 02

UDYAM / TS-09-0148996

చరిత్రలో ఈ రోజు

1846: ప్రపంచ జానపద దినోత్సవం

1864: మొదటి జెనీవా సదస్సులో 12 దేశాలు సంతకం చేసాయి.

1869: నిజాం పరిపాలనలో పనిచేసిన పోలీసు ఉన్నతాధికారి పింగళి వెంకట రామారెడ్డి జననం (మ.1953).

1922: అల్లూరి సీతారామరాజు ద్వారా మన్యం విప్లవం ప్రారంభించబడినది.

1932: టెలివిజన్ ప్రసారాలను ప్రసారం చేయు మొదటి ప్రయోగాన్ని బి.బి.సి నిర్వహించింది.

1933: భారతీయ నృత్యకారుడు, నటుడు గోపీకృష్ణ జననం (మ.1994).

1955: కథానాయకుడు, పద్మ విభూషణ్ చిరంజీవి జననం. (చిత్రంలో)

1964: రంగస్థల నటీమణి రేకందార్ గుణవతి జననం.

2014: కన్నడ రచయిత యు.ఆర్.అనంతమూర్తి మరణం (జ.1932).



లాటరీ కొట్టు.. లైఫ్ సెట్టు!

దశ, హైదరాబాద్: ఒక్క సారి లిక్కర్ దుకాణం లాటరీలో తగిలితే లైఫ్ సెటిల్ అయిపోతుందని కొంత మంది అనుకుంటూ ఉంటారు. అందుకే అప్లికేషన్ ఫీజు కాస్త ఎక్కువైనా.. ఆ వ్యాపారంతో సంబంధం లేని వాళ్లు కూడా అప్లయ్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు మరో సారి తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.తెలంగాణ ప్రభుత్వం 20252027 కాలానికి మద్యం దుకాణాల (A4) లైసెన్సుల జారీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ లైసెన్సులు డిసెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2027 వరకు చెల్లుబాటులో ఉంటాయి. డిసెంబర్ 1, 2025 నుండి నవంబర్ 30, 2027 వరకు 2 సంవత్సరాలు లైసెన్స్ కాలపరిమితి ఉంటుంది. తెలంగాణలో మొత్తం 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. వాటికి లైసెన్సులు జారీ చేస్తారు. ఒక్కో అప్లికేషన్‌కు నాన్‌రిఫండబుల్ ఫీజు రూ. 3 లక్షలుగా ఖరారు చేశారు. గత లైసెన్స్ కాలంలో (202325) ఈ ఫీజు రూ. 2 లక్షలు మాత్రమే ఉండేది. ఈ ఏడాది లక్ష రూపాయలు పెంచారు. జనాభా ఆధారంగా ఆరు స్లాబ్‌లలో లైసెన్స్ ఫీజు నిర్ణయించారు. జనాభా 5,000 వరకు సంవత్సరానికి రూ. 50 లక్షలు లైసెన్స్ ఫీజు చెల్లించారు. 5,000 నుంచి 50,000 జనాభా ఉన్న చోట ఏటా రూ. 55 లక్షలు ఫీజు చెల్లించాలి. అలాగే 50,000 నుంచి 1 లక్ష జనాభా ఉన్నప్రాంతాల్లో రూ. 60 లక్షలు లక్ష నుంచి 5 లక్షలు జనాభా ఉన్నప్రాంతాల్లో రూ. 65 లక్షలు, 5 లక్షలు నుంచి 20 లక్షలు జనాభా ఉన్న నగరాల్లో రూ. 85 లక్షలు 20 లక్షల పైబడి జనాభా ఉన్న నగరాల్లో మద్యం దుకాణానికి రూ. 1 కోటి 10 లక్షలు ఏడాదికి లైసెన్స్ ఫీజులుగా ఖరారు చేశారు. ఈ ఫీజును ఏడాదికి ఆరు సమాన వాయిదాల్లో చెల్లించాలి. అదనంగా, స్పెషల్ రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (SRET) రూ. 5 లక్షలు సంవత్సరానికి చెల్లించాలి. గత ఏడాది మొత్తం దుకాణాల్లో 15 శాతం గౌడ్ సామాజిక వర్గానికి, 10 శాతం షెడ్యూల్డ్ కులాలకు (SC), 5 శాతం షెడ్యూల్డ్ తెగలకు (ST) రిజర్వ్ చేశారు. ఈ సారి కూడా ఆ రిజర్వేషన్లు కొనసాగనున్నాయి. రిజర్వేషన్ దుకాణాలు జిల్లాలోని సంబంధిత సామాజిక వర్గ జనాభా ఆధారంగా కేటాయిస్తారు. లైసెన్సులు లాటరీ విధానం (డ్రా ఆఫ్ లాట్స్) ద్వారా కేటాయిస్తారు. ఈ ప్రక్రియ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరుగుతుంది. ఎక్సైజ్ కమిషనర్ షెడ్యూల్‌ను ప్రకటిస్తారు.A4 దుకాణాలను వాక్‌ఇన్ స్టోర్స్‌గా మార్చుకునేందుకు అవకాశం ఉంది, దీనికి అదనంగా రూ. 5 లక్షలు ఏడాదికి చెల్లించాల్సి ఉంటుంది. ఏ ప్రాంతంలోఅయినా కొన్ని దుకాణాలు కేటాయించబడకపోతే, ఎక్సైజ్ శాఖ లేదా తెలంగాణ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ వాటిని నిర్వహిస్తుంది. లేకపోతే రీనోటిఫికేషన్ జారీ చేయవచ్చు. గతంలో (2023 25) 1.31 లక్షల అప్లికేషన్ల ద్వారా రూ.2,639 కోట్ల ఆదాయం సమకూరింది. ఈసారి, ఫీజు పెంపు కారణంగా ఆదాయం మరింత ఎక్కువగా ఉండవచ్చని అంచనా. దరఖాస్తుదారులు వ్యక్తులు, పార్టనర్‌షిప్ ఫర్మ్‌లు, కంపెనీలు , ఒకే దుకాణానికి బహుళ అప్లికేషన్లు సమర్పించే అవకాశం ఉంది, ప్రతి అప్లికేషన్‌కు రూ. 3 లక్షల ఫీజు చెల్లించాలి.

డిసెంబర్ 1 నుంచి కొత్త లిక్కర్ పాలసీ..! లాటరీలో తగిలితే లైఫ్ సెటిల్ .. నాన్-రిఫండబుల్ ఫీజు రూ. 3 లక్షలు. రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు

విద్యుత్ షాక్ ఘటనలతో కేబుల్స్ కట్ చేయాల్సి వస్తోంది: సీఎండీ

దశ, హైదరాబాద్: విద్యుత్ షాక్ ఘటనలు సెంట్రల్ హైదరాబాద్ పరిధిలోనే చోటు చేసుకుంటున్నాయని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ విచారం వ్యక్తం చేశారు. విద్యుత్ షాక్‌తో ఏడుగురు చనిపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో సీఎండీ ముషారఫ్ అలీ మాట్లాడుతూ..టీవీ కేబుల్స్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ రెగ్యులర్‌గా కరెంట్ వైర్లకు దగ్గరగా పెట్టడంతో వర్షా కాలంలో ఇబ్బందులు తలెత్తే.. ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ అంశంపై గ్రేటర్ పరిధిలోని కేబుల్ ఆపరేటర్స్‌తో చాల సార్లు సమావేశం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయినా వాళ్ళు మారడం లేదన్నారు. అందువల్లే కేబుల్స్ కట్ చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వర్ష కాలంలో సాధ్యమైనంత వరకు జాగ్రత్తగా ఉండాలంటూ నగర వాసులకు ఆయన కీలక సూచన చేశారు. కేబుల్స్ కట్ చేయడం వల్ల ఆసుపత్రుల్లో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయం చూడాలని ఇప్పటికే కేబుల్స్ ఆపరేటర్స్‌కు సూచించామన్నారు. అయితే కేబుల్స్ కట్ చేయడంపై తెలంగాణ హైకోర్టు కొన్ని కీలక సూచనలు చేసింది.. ఆ క్రమంలో కోర్టు వివరణ ఇచ్చిన తర్వాత.. తదుపరి యాక్షన్ ఉంటుందని సీఎండీ ముషారఫ్ అలీ వెల్లడించారు.

సౌత్ జోన్ జాతీయ క్రికెట్ జట్టుకు సాయి ప్రీతం రెడ్డి ఎంపిక

సన్మానించిన క్యాండర్ షైన్ యాజమాన్యం

దశ, పెద్ద అంబర్పేట: తెలంగాణ రాష్ట్రం సీబీఎస్ఈ క్లస్టర్ సౌత్ జోన్ లో జాతీయ క్రికెట్ జట్టుకు రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని క్యాండర్ షైన్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కంచర్ల సాయి ప్రీతం రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు గతవారం చెన్నైలో జరిగిన ఎంపిక కార్యక్రమంలో సాయి ప్రీతం తన ప్రతిభను కనబరిచి జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సాయి ప్రీతం చదివే పాఠశాల క్యాండర్ షైన్ పాఠశాల యాజమాన్యం గురువారం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఈ మల్లారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో కేవలం విద్యకే కాకుండా అని రంగాలలో విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లేందుకు తాము పూర్తి సహకారాన్ని అందజేస్తున్నామన్నారు. విద్యార్థులలో ఉన్న ప్రతిభ వెలోకి తీస్తూ ఎదిగేటట్లుగా తమ పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు. పాఠశాలలో విద్యతోపాటు క్రీడలు, మార్షల్ ఆర్ట్స్, ఎన్సిసి, నృత్యం వంటి వాటిలో అనుభవం కలిగిన వారిచే శిక్షణ ఇస్తూ విజయాలకు మార్గం చూపుతున్నామన్నారు సాయి ప్రీతంతో పాటు ఇతర విద్యార్థులు కూడా తమ ప్రతిభను కనబరుస్తూ ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు కూడా సహకారం అందించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో సాయి ప్రితం ను సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి దివ్య, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు. కాగా సాయి ప్రీతం రెడ్డి తండ్రి కంచర్ల సత్యనారాయణ రెడ్డి (చింటూ) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా రాజకీయాల్లో ఉన్నారు.

శ్రేయస్ ఇన్స్టిట్యూట్ లో ఘనంగా ఓరియెంటేషన్ డే

దశ, పెద్ద అంబర్ పేట : శ్రేయస్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) లో 15 వ ఓరియెంటేషన్ డే ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ టీ కిషన్ కుమార్ రెడ్డి, పిహెచ్.డి వైస్ ఛాన్సలర్, (జె ఎన్ టీ యూ హేచ్) పాల్గొన్నారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ ఇకపై విద్య ప్రస్థానం లో ఇప్పటి వారికి ఒకలా ఇక నుండి వేరుగా కొనసాగనుందంటూ, సమన్వయంతో చుట్టూ వచ్చే మార్పులను పరిగణలోకి తీసుకోవాలని సూచిస్తూ లైఫ్ స్కిల్స్ ఎంత ముఖ్యమో నిజాయితీ గల జీవితం కూడా అంతే ముఖ్యమని సూచించారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ అనంతుల హ్రిదయ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాకేంతిక విద్యతో ఐటీ లో ఉన్నత శిఖరాలను అధిరోహించవొచ్చన్నారు . అందుకు శ్రేయాస్ కళాశాల ఉన్నతమైన వేదికగా గత 14 సవత్సరాలుగా రాణిస్తున్నందుకు గర్విస్తున్నామన్నారు . కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.సి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ గత సంవత్సరం అత్యధికంగా 18 లక్షల ప్యాకేజి తో ప్లేసెమెంట్ సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల సెక్రెటరీ చింతల రవీంద్రనాథ్ యాదవ్, చైర్మన్ అనంతుల వినయ్ కుమార్ రెడ్డి, ఎచ్ ఓ డీ లు ఇతర సిబ్బంది విద్యార్థులు తల్లితండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో నియోజకవర్గం : ఎమ్మెల్యే మల్రెడ్డి

దశ, పెద్ద అంబర్ పేట : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు తనవంతు సహాయ సహకారాలను అందజేస్తున్నానని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణ పురం లో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ గణేష్ మండపాన్ని ఆయన మాజీ వైస్ చైర్మన్ సిద్ధంకి కృష్ణారెడ్డి తో కలిసి ప్రారంభించారు. కాలనీ సభ్యులు తోపాటు కాలనీవాసులంతా ఏకతాటి పైకి వచ్చి లక్షల రూపాయలను పోగుచేసుకుని కమ్యూనిటీ హాల్ను నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపెల్లి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ కార్యదర్శి పాలడుగు నాగార్జున, నాయకులు వడ్డేపల్లి విజయేందర్ రెడ్డి, కంచర్ల సత్యనారాయణ రెడ్డి, పండుగల రాజు, పసుల రాజేందర్, గంట శ్రీనివాస్ రెడ్డి, సురేష్, చెరుకూరు జగన్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, ట్రెజరర్ సూర్య కళావతి , వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, గౌరవాధ్యక్షుడు శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి '

దశ, ఎల్బీనగర్ : మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని, లొంగిపోయినవారికి ప్రభుత్వం పునరావాసం కల్పిస్తున్నదని, లొంగి పోయిన మావోయిస్టులు ప్రజల్లో ఉంటూ ప్రజా చైతన్యానికి కృషి చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు అన్నారు. గురువారం ఇద్దరు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో స్టేట్ కమిటీ మెంబర్ కాకరాల సునీత అలియాస్ బద్రి ఏరియా కమిటీ మెంబర్ హరీష్ ఉన్నారు. ప్రస్తుత యువతరం మావోయిస్టులకు దూరంగా ఉన్నట్లు చెప్పారు. ఏ విద్యార్థి కూడా మావోయిస్టు పార్టీలో చేరడం లేదన్నారు. మావోయిజం ఒక కాలం చెల్లిన భావజాలం అని, మావోయిస్టులకు ఇదే మా విన్నపం "ఆయుధాలు వదిలి రహస్య జీవితాన్ని వదిలివేయండి ప్రజల ప్రధాన స్రవంతిలో చేరండి" అని పిలుపునిచ్చారు. మావోయిస్టు సీనియర్ నాయకురాలు సునీత చెల్లెలు మాధవి కూడా మావోయిస్టు పార్టీలో ఉన్నారని, ఆమె కూడా జన జీవన స్రవంతిలోకి రావాలని కోరారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల ఇప్పటి వరకు 387మంది జన జీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు.

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు.. కాంగ్రెస్‌లో చేరలేదంటున్న ఎమ్మెల్యేలు..?

దశ, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో.. పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై గెలిచిన ఈ పదిమంది ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పార్టీ మారారు. దీంతో ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ.. బీఆర్ఎస్ ధర్మాసనాన్ని ఆశ్రయించింది. ఈ కేసులో, సుప్రీంకోర్టు గత నెల 25న స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలంటూ ఆదేశించింది. దీని ప్రకారం.. ఇప్పుడు ఈ పదిమంది ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించి, వారి వివరణలు తీసుకున్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలలో కొందరు తాము కాంగ్రెస్‌లో చేరలేదని చెబుతున్నట్లు సమాచారం. గత నెల 25న పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.

నోటీసులు అందుకున్న ఎమ్మెల్యేలు :

1. కడియం శ్రీహరి
2. దానం నాగేందర్
3. పోచారం శ్రీనివాస్ రెడ్డి
4. సంజయ్ కుమార్
5. తెల్లం వెంకట్రావు
6. అరెకపూడి గాంధీ
7. కాలె యాదయ్య
8. ప్రకాశ్ గౌడ్
9. కృష్ణమోహన్ రెడ్డి
10. మహిపాల్ రెడ్డి

మియాపూర్: అనుమానస్పద స్థితిలో కుటుంబం మృతి

దశ, హైదరాబాద్: మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. స్థానిక మక్త మహబూబ్‌పేటలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు వ్యక్తులు అనుమానస్పద స్థితిలో మరణించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు గురువారం ఉదయం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఈ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. వీరి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అందులో భాగంగా ఆ ఇంటి పరిసరాల్లోని వారిని పోలీసులు విచారిస్తున్నారు. అయితే పసి కందును చంపేసి అనంతరం ఆ కుటుంబం ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. పసి కందును హత్య చేసి.. అనంతరం వారంతా విషయం తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే పోస్ట్ మార్టం నివేదిక అందిన తర్వాత ఈ కేసులో ఒక స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు. ఒకే కుటుంబంలోని వారంతా ఆత్మహత్య చేసుకోవడంతో.. స్థానికుల్లో తీవ్ర భయాందోళన వ్యక్తమవుతోంది. మృతుల వివరాలు.. లక్ష్మయ్య (60), వెంకటమ్మ (55), అల్లుడు అనిల్ (40), కవిత (38)తోపాటు అనిల్, కవితల కుమార్తె అప్పు (2). గా స్థానికులు తెలిపారు.

దశ
నిజం.. నిర్భయంగా..

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోనాల ఉత్సవాలు

దశ, ఇబ్రహీం పట్నం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం "సాహిత్య ,సాంస్కృతిక విభాగం " ఆధ్వర్యంలో కళాశాలలో తెలంగాణ రాష్ట్ర పండుగ " బోనాల ఉత్సవాలు" ఘనంగా నిర్వహించారు. కళాశాల మహిళా అధ్యాపకులు సిబ్బంది , విద్యార్థిని లు బోనం తయారు చేసి సమీపంలోని పోచమ్మ దేవస్థానానికి తరలి వెళ్ళి అమ్మ వారికి బోనం సమర్పించి అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.ఎస్ రాధిక మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని తెలిపారు .కళాశాల సాహిత్య, సాంస్కృతిక విభాగ కన్వీనర్ , తెలుగు సహాయ ఆచార్యులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని మాట్లాడుతూ బోనాల పండుగ ప్రాశస్త్యాన్ని వివరించారు. సాహిత్య, సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. విద్యార్థి సురేష్ పోతురాజు వేషం వేసి అందరిని అలరించాడు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ అధ్యాపకులు డీ వీ రావు,డా.రవి కుమార్ ,డా.పవన్ కుమార్,డా. నరేందర్ రెడ్డి,డా.వీరా రెడ్డి,శ్రీకృష్ణ, సురేశ్ నాయుడు,డా. నర్సింగరావు ,హృదయరాజు,కృష్ణ,డా.కరుణ ,డా.సురేఖ,డా.రచన,డా.నీలిమ, ప్రసాద్,వంశీ,శ్రీనివాస్ లు ,లిఖిత లు పాల్గొన్నారు.

శ్వేత హెల్త్ కేర్ సెంటర్ డాక్టర్ పై కేసు నమోదు

❖ *నకిలీ డాక్టర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న పోలీసులు*

దశ, హయత్ నగర్ : వైద్యశాఖ అధికారుల ఎలాంటి అనుమతులు లేకుండా అల్లోపతి వైద్యం అందిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నకిలీ డాక్టర్లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ ఆఫీసర్స్ కొరడా ఝూలిపిస్తున్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ లో డాక్టర్ శ్వేత హెల్త్ కేర్ సెంటర్ నిర్వహిస్తున్న రాజేష్ కుమార్ పై హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదయింది. రాజేష్ కుమార్ ఎంబీబీఎస్ అర్హత లేకుండా అల్లోపతి వైద్యం అందిస్తున్నారని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ విజిలెన్స్ ఆఫీసర్ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

2025 ఏప్రిల్ నెల 13న విజిలెన్స్ అధికారి హయత్ నగర్ లోని డాక్టర్ శ్వేత హెల్త్ కేర్ దయా గ్నోస్టిక్ సెంటర్ కు వెళ్లి రోగిలాగా నటించారు, ఆ సమయంలో డాక్టర్ అల్లోపతి మందులను సూచించారని, బ్యాచిలర్ ఆఫ్ హెూమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ(బిహెచ్ఎంఎస్) డిగ్రీని ఆయుష్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ చూపించే కన్సల్టేషన్ ఫైల్ ను సమర్పించారు. ఇది ఆధునిక వైద్యంతో తప్పుదారి పట్టించే విధంగా ముడిపడి ఉన్నదని ధ్రువీకరణ తర్వాత ఏపీఎంసీ / ఎఫ్ఎంఆర్ /9630 నెంబర్ అతని ఆయుష్ రిజిస్ట్రేషన్ తో సంబంధం కలిగి ఉందని, ఏదైనా ఎంబిబిఎస్ అర్హతతో సంబంధం లేదని తద్వారా అతను ఆధునిక వైద్యం అభ్యసించడానికి వీలు కల్పిస్తుందని కనుక్కోబడింది. డాక్టర్ రాజేష్ కుమార్ ఎం కూడా నెంబర్ తప్పుగా ముద్రించారని అని పేర్కొన్నారు. ఇలాంటి అనధికార పద్ధతుల కోసం 2024 సంవత్సరంలో పోలీసు టాస్క్ ఫోర్స్ నిర్వహించిన గత దర్యాప్తులో పాల్గొన్నారు. ఈ ప్రవర్తన జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) చట్టం 2019 యొక్క ఉల్లంఘనగా పరిగనించబడుతుంది. ఇది ఎంబిబిఎస్ అర్హత లేని వ్యక్తులు ఆధునిక వైద్యం చేస్తూ డాక్టర్ రాజేష్ కుమార్ చట్టవిరుద్ధంగా అల్లోపతి మందులను సూచించడం ఇంజక్షన్లు ఇవ్వడం అవసరమైన అర్హతలు లేకుండా అల్లోపతి వైద్యుడిగా ప్రాక్టీస్ చేయడం చేస్తున్నారు, ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నియమాలు (2013) లోని నియమం8(2)(9), ఎన్ ఎం సి చట్టం 2019లోని సెక్షన్లు 22 మరియు 34, బిఎన్ఎస్ చట్టంలోని సెక్షన్లు 318, 319, ఎంబిబిఎస్ అర్హత లేకుండా రోగులకు వైద్యం అందిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హయత్ నగర్ లోని డాక్టర్ శ్వేతా హెల్త్ కేర్ సెంటర్ డాక్టర్ ఎం రాజేష్ కుమార్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు. ఎంబిబిఎస్ డాక్టర్లుగా చలామణి అవుతూ రోగులకు నకిలీ వైద్యం అందిస్తున్న నకిలీ డాక్టర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.



కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

❖ *పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ వేణారెడ్డి లు*

దశ, సూర్యాపేట ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి లు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్పరాజు రమేష్ సమక్షంలో 13వ వార్డు బాషానాయక్ తండకు చెందిన బిఎస్పి, బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి గండమల్ల వసంత, పోలేపాక సతీష్, సాయి, రాజు, హుస్సేన్ లకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలు కడుపులో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు. పార్టీలోకి వస్తున్న నాయకులు ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, ధరావత్ వీరన్న నాయక్, చింతమల్ల రమేష్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి,సాయి నేత, పందిరి మల్లేష్, చింత వెంకన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2025-26 ఎస్.జి.ఎఫ్. క్రీడల తేదీలు ఖరారు

❖ *క్రీడల విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి: మండల విద్యాధికారి బి. శ్రీనివాస్*

దశ హుజూరాబాద్: 202526 సంవత్సరానికి గాను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణపై మండల స్థాయి సమావేశం హుజూరాబాద్ లోని మండల విద్య వనరుల కేంద్రం లో నిర్వహించారు. స్థానిక మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్స్,పి ఈ టి ఉపాధ్యాయులు హాజరయ్యారు. సమావేశంలో క్రీడల నిర్వహణ తేదీలను ఖరారు చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, గత సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఎస్ జి ఎఫ్, క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని పిడి ,లు, పి ఈ టి,లకు దిశానిర్దేశం చేశారు. క్రీడల ద్వారా విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని, ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్ తో పాటు మండలంలోని పలు పాఠశాలల పిడి,లు, పి ఈ టి ,లు పాల్గొన్నారు

జిల్లా కలెక్టర్ ను కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ సిహెచ్ అంజిరెడ్డి

దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి : జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ సిహెచ్ అంజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు

పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

❖ *ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్*

దశ సూర్యాపేట ప్రతినిధి : పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లతో సొంత ఇంటి కల నెరవేరుతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త తెలిపారు. గురువారం సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు 81 మందికి పట్టాలు అందజేయగ 30 మంది ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 నెలల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సహకారంతో 81 మంది పేదలకు ఇళ్ల స్థలాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చింత అలివేలు కేశాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దాసరి నరసయ్య, మాజీ వార్డు సభ్యులు దాసరి శ్రీనివాస్, పోకల వరుణ్, దుర్గం విజయ్, నాయకులు కాంపాటి రమేష్, వీరమల్ల అంజయ్య, జాల మాణిక్యం, బొడ్డు సైదులు, సూరారపు రమేష్, బొర్రాజు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలను పొందాలి

దశ సూర్యాపేట ప్రతినిధి: వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన జె ఎస్ బ్రదర్స్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ బట్టల షాపును ప్రారంభించారు. ఈ కార్యకమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులు ఎలిమినేట్ అభినయ్, చింత రమేష్, రావుల రాంబాబు, 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్పరాజ్ రమేష్, నిర్వాహకులు జాటోత్ సురేష్ జాటోతు జితేందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే కవ్వంపల్లికి పరామర్శ

దశ, హుజురాబాద్ : మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించారు. ఈ విషాద సమయంలో హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ వొడితల ప్రణవ్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.కవ్వంపల్లి రాజేశం నివాసానికి వెళ్లిన వొడితల ప్రణవ్, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణతో పాటు కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని ప్రణవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వొడితల ప్రణవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

ఉల్లాస్ యాప్ లో నమోదైన వాలంటీర్లకు శిక్షణ

❖ *జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్*

దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి : నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందులో నమోదు చేయబడిన వాలంటీర్లకు త్వరలో శిక్షణ అందించి చదువు నేర్పే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సెర్ప్ జిల్లా స్థాయి స్త్రీ నిధి సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సాంఘిక సంక్షేమ అధికారి దుర్గాప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, స్త్రీనిధి జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి

❖ *బెల్లంపల్లి ఏసిపి రవికుమార్*

దశ, మంచిర్యాల / మందమర్రి : రానున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని, వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. అనంతరం మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రణవ్

దశ హుజూరాబాద్: వైద్యం కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకుఅన్నిరకాలచర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం వైద్య రంగానికి సంబంధించి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, దాంట్లో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయో తెలుసుకోవడానికి తనిఖీ చేశామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.దవాఖానలో ఎలాంటి చికిత్స అందిస్తున్నారని,ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేరుగా రోగులను అడిగి తెలుసుకున్నారు. నిన్నటిదాకా వర్షాభావ పరిస్థితుల వల్ల రోగాలు ప్రబలే అవకాశం ఉందని,రోగాల బారిన పడకుండా అన్నిచర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీ చేసే సమయంలో పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నాణ్యమైన వస్త్రాలు విక్రయించి ప్రజల మన్ననలు పొందాలి

❖ *గండూరి షాపింగ్ మాల్ ను ప్రారంభించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి*

దశ సూర్యాపేట ప్రతినిధి: నాణ్యమైన వస్త్రాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన గండూరి షాపింగ్ మాల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు, పురుషులు మెచ్చేలా సరికొత్త మోడల్స్ ను పరిచయం చేస్తూ 30సంవత్సరాల విశేష అనుభవంతో గండూరి షాపింగ్ మాల్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గండూరి షాపింగ్ మాల్ నిర్వాహకులు బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్ గండూరి పావనిలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, సవరాల సత్యనారాయణ, గండూరి శంకర్ తో పాటు మాజీ ప్రజాప్రతినిదులు, నాయకులు, వస్త్ర వ్యాపారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

తెలంగాణ సమాజంపై మార్వాడీల కత్తి

❖ *ఓయు జెఏసి బంద్ కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు*

దశ, హుజురాబాద్: తెలంగాణ సమాజం పై మార్వాడీలు కత్తి పెట్టారని విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విశ్వకర్మసంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్వాడి వ్యాపారాలు చేసే వ్యాపారాల వల్ల విశ్వకర్మల వృత్తి పూర్తిగా దెబ్బతింటున్నదని మండిపడ్డారు. మార్వాడీలు విశ్వకర్మల వృత్తిని కబళిస్తున్నారని దీంతో తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. మార్వాడీలు అన్ని రకాల వ్యాపారాలు చేస్తూ నాణ్యతలేని నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. మార్వాడీల గో బ్యాక్ ఉద్యమానికి ఓయూ జెఏస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇచ్చిన రాష్ట్ర బంద్ కు విశ్వకర్మల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.ఈ సమావేశంలో విశ్వకర్మ సంఘం నాయకులు నందగిరి శ్రీనివాస్, రాంపల్లి బిక్షపతి, రావుల వేణు, వేము నూరి శ్రీనివాస్, చల్లూరి రఘు, బాణాల సత్యం, నందా చారి, బిక్షపతి ,పంచకోటి సత్యనారాయణ, బండ్లోజు లింగమూర్తి, రాంపల్లి రాజ్ కుమార్, నాంపల్లి మహేందర్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధితో పాటు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు

❖ *జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్*

దశ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి : ప్రభుత్వ పాఠశాలల ద్వారా విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం బాబా నగర్ గ్రామంలోని ప్రభుత్వ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, వసతి గృహం, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు, తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో మెరిసిన అశోక్ మాస్టర్స్ ట్యుటోరియల్స్ విద్యార్థులు

❖ *అభినందించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి*

దశ సూర్యాపేట ప్రతినిధి: మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్ -2025 లో అత్యుత్తమ స్థాయిలో ప్రతిభ కనబరిచిన కూనూరీ అనుజ, కూనూరీ శాన్విత లు పొందిన ప్రశంసా పత్రాలను మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి వారికి అందించి చిన్నారులను అభింధించారు. వారికి గైడెన్స్ ఇచ్చిన అశోక్, మాస్టర్స్ ట్యుటోరియల్స్ డైరెక్టర్ మడ్డి అశోక్ కుమార్ ని అభింధించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు షీలా శంకర్, గట్టికల్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మడ్డి విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.